


మన
# భానుపురి
ఇది సూర్యాపేట వార్తల ఉషాకిరణం




మంగళవారం 4 ఆగస్టు 2026 ఎడిటర్ :- బచ్చు పురుషోత్తం పేజీలు :- 3

# ప్రజలు డ్రూ గోల్డ్ సంస్థను సద్వినియోగం చేసుకోండి









భానుపురి /సూర్యాపేట ప్రతినిధి

ప్రజలు డ్రు గోల్డ్ సంస్థను సద్వినియోగం చేసుకోవాలని అని మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాది తెలిపారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద గల బిగ్ సి పై మొదటి అంతస్తులో నూతనంగా ఏర్పాటు ఏర్పాటు చేసిన డ్రూ గోల్డ్ రీసైక్లింగ్ 20వ బ్రాంచ్ ని వారు ప్రారంభించి మాట్లాడారు. డ్రూ గోల్డ్ ఏవీపీ (ఆపరేషన్స్) శివకుమారి మాట్లాడుతూ పాత బంగారం, వినియోగంలో లేని బంగారం, తాకట్టులో ఉన్న బంగారాన్ని ఎలాంటి ఇబ్బందులు లేకుండా నగదుగా మార్చుకునే అవకాశం డ్రూ గోల్డ్ కల్పిస్తోంది అన్నారు. వినియోగదారుల సమక్షంలోనే బంగారాన్ని పరీక్షించి, కరిగించి, తూకం వేసి, అత్యాధునిక సాంకేతికతతో స్వచ్ఛతను నిర్ధారించి, మార్కెట్లో ఉత్తమ ధరను అందిస్తోంది అని తెలిపారు. వినియోగదారులు తమ నగదును బ్యాంక్ ఖాతా ద్వారా వెంటనే పొందవచ్చుఅని, బ్యాంకులు, ఆర్థిక సంస్థలు, పాన్ బ్రోకర్ల వద్ద తాకట్టులో ఉన్న బంగారాన్ని విడుదల చేయించడంలో కూడా డ్రూ గోల్డ్ ప్రత్యేక సహాయం అందిస్తోంది అని తెలిపారు. . సూర్యాపేట లో బ్రాంచ్ ప్రారంభోత్సవం సందర్భంగా తొలి మూడు రోజుల పాటు సాధారణంగా ఉండే 3% సేవా రుసుము కు బదులుగా కేవలం 1.5% ప్రత్యేక సేవా రుసుముతో సేవలు అందిస్తుందని తెలిపారు. ఇప్పటికే 30,000 మందికి పైగా వినియోగదారులకు సేవలందించిన డ్రూ గోల్డ్ దేశవ్యాప్తంగా తన విస్తరణను వేగవంతం చేస్తోందని తెలిపారు. 2027 మార్చి నాటికి మరో 15 కొత్త బ్రాంచీలను ప్రారంభించడంతో పాటు అంతర్జాతీయ మార్కెట్లలోకి కూడా అడుగుపెట్టాలని లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. తెలంగాణ లో ఖమ్మం, సంగారెడ్డి, మహబూబ్నగర్, సూర్యాపేట, కూకట్పల్లి, చందానగర్, మణికొండ, సుచిత్ర, నేరేడ్మెట్, మెట్టుగూడ, నాగోల్, వనస్థలిపురం, బంజారాహిల్స్, నారాయణగూడ తో పాటు ఆంధ్రప్రదేశ్ లోని విశాఖపట్నం, గుంటూరు, రాజమండ్రి, కాకినాడ, భీమవరం, నెల్లూరు లో బ్రాంచ్ లో ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ మేనేజర్ శ్రీనాథ్ బ్రాంచ్ మేనేజర్ మహేష్ సిబ్బంది శ్యామ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




## ఖాతాదారుల మన్ననలు పొందాలి



భానుపురి/ సూర్యాపేట టౌన్

ఖాతాదారుల మన్ననలను పొందేలా బ్యాంకు సేవలు ఉండాలని ఏఎస్ ట్రేడర్స్ సివిల్ కాంట్రాక్టర్, పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు మహమ్మద్ అంజద్ అలీ అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శంకర్ విలాస్ సెంటర్‌లో టీఎంబీ (తమిళనాడు బ్యాంక్) నూతన శాఖను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఖాతాదారులకు అత్యాధునిక బ్యాంకింగ్ సేవలను ఒకే చోట అందించడమే బ్యాంకు లక్ష్యమని తెలిపారు. పొదుపు, కరెంట్ ఖాతాలతో పాటు గృహ, వాహన, వ్యాపార రుణాలు, డిజిటల్ బ్యాంకింగ్, ఇంటర్నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్ వంటి సేవలను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు. ప్రజలు బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలని, వేగవంతమైన, పారదర్శకమైన, నాణ్యమైన సేవలను అందించేందుకు బ్యాంకు కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ జమాసన్ ఇబ్బారాజ్, అసిస్టెంట్ మేనేజర్ బాలరాజు, ఏజీఎం రవీంద్రన్, ఖాతాదారులు కుక్కడపు శ్రీనివాస్, మిర్యాల సుధాకర్, దంతాల శ్రీనివాస్ నాయుడు, రాజేష్, వేముల యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో సోమా ప్రవీణ్ కు సన్మానం



భానుపురి/సూర్యాపేట టౌన్

ఈ నెల 2 న హైదరాబాద్ లోని లకిడికపూల్ శ్రీ వాసవి సేవా కేంద్రం లో జరిగిన ఆర్య వైశ్య మహాసభ రాష్ట్ర యువజన విభాగం లో సూర్యాపేట కు చెందిన సోమా ప్రవీణ్ కుమార్ రాష్ట్ర యువజన సంఘం ఉపాధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భముగా సోమవారం ఆయన నివాసం లో సూర్యాపేట సీనియర్ సీజన్ సభ్యులు శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భముగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఆర్య వైశ్య సంఘం అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్య క్రమంలో సీనియర్ సిటిజన్ నాయకులు గుడుగుంట్ల విద్యాసాగర్ ,తల్లాడ ఉపేందర్ ,గుండా అశోక్, గుండా సాంబమూర్తి, తల్లాడ కృష్ణమూర్తి ఉప్పల వెంకన్న ,ఈగ రామయ్య సూర్యాపేట పట్టణ ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు కందిబండ సూరయ్య కార్యవర్గ సభ్యులు కందిబండ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పుస్తకాల పంపిణీ

భానుపురి / నేరేడుచర్ల




లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ షేక్ యూసుఫ్ ఆధ్వర్యంలో, జడ్పీహెచ్ఎస్ నేరేడుచర్ల ప్రధానోపాధ్యాయులు బట్టు మధు అధ్యక్షతన విద్యార్థులకు పుస్తకాల పంపిణీ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి లయన్స్ క్లబ్ ఆనరబుల్ అడ్వైజరీ చైర్మన్ రాచకొండ విజయలక్ష్మి ముఖ్య అతిథిగా హాజరై సుమారు ?10,000 విలువైన పుస్తకాలను విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల విద్యాభివృద్ధికి సహాయం చేయడం ఎంతో సంతృప్తిని ఇస్తుందని, తాము అందించిన సహాయంతో విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదిగినప్పుడు కలిగే ఆనందం ఎంతో విలువైనదని అన్నారు. అదేవిధంగా నూకల కోటిరెడ్డి, రామయ్య లు తమ వంతు సహకారంగా ముద్రిత చూచిరాత పుస్తకాలను విద్యార్థులకు అందజేశారు. విద్యార్థుల చదువుకు అవసరమైన పుస్తకాలను అందించడం ద్వారా వారిని విద్యాపరంగా ప్రోత్సహించడం అభినందనీయమని పాఠశాల ఉపాధ్యాయులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షులు గుండె సత్యనారాయణ, బాల వెంకటేశ్వర్లు, అడ్వైజరీ సభ్యులు కొట్టు లక్ష్మీనారాయణ గౌడ్, సభ్యులు శావయ్య, గరణి అరుణ, పాఠశాల ఉపాధ్యాయులు రషీద్ ఖాన్, మాతంగి సైదులు, కొనతం వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేటకు రైలు సాధించేవరకు పోరాటం ఆగదు





భానుపురి /సూర్యాపేట టౌన్

సూర్యాపేటలో రైల్వేను సాధించేందుకు రైల్వే సాధన సమితి ఏర్పాటై నెల రోజులు కావస్తున్నది అని ఈ నెల రోజుల్లో అది అద్భుతమైన విజయాలు సాధించిందని రైల్వే సాధన సమితి కన్వీనర్ దేగల జనార్ధన్ తెలిపారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని రైల్వే సాధన సమితి కార్యాలయంలో సూర్యాపేట మీదుగా హై స్పీడ్ రైల్ కోసం ప్రజా పిలుపు కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూర్యాపేటకు రైల్వే రాకపోవడం చారిత్రాత్మక దారుణమని ఆయన అభిప్రాయ పడ్డారు. రైల్వేను సాధిం చడం కోసం ప్రజల్ని సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపట్టి రైలు సాధించేవరకు ఈ పోరాటం ఆగదని దీనికోసం ప్రజల మద్దతు సేకరిస్తామని ఆయన ప్రకటించారు. రైల్వే ఉద్యమా నికి రాజకీయాల కతీతంగా సకల జనులు, తెలంగాణ ఉద్యమం మాదిరి గా మద్దతు పలకాల ని విజ్ఞప్తి చేశారు. కో కన్వీనర్ ప్రతాప్ మాట్లాడుతూ ప్రజల్ని కరపత్రం ద్వారా ప్రచారం నిర్వహిస్తూ వాళ్ళందరినీ చైతన్య పరచడం జరుగుతుందని తెలిపారు. రైల్వే సాధన కొరకు పోరాటాలు నిర్వహిస్తామని, మానవ హారం వరకు కూడా విశ్రమించేది లేదని గుర్తు చేస్తూ ఇంకా ముఖ్యంగా మేము చేసే పోరాటాన్ని గుర్తించి మాకు రైల్వే లైన్ మంజూరు చేయకపోతే అన్ని రాజకీయ పార్టీలు రేపు ఓట్లు వస్తే మీరు నిలదీయాలని, మీకు ఓటు ఎందుకు వేయాలి మాకు ఇంతవరకు రైల్వే లైన్ ఎందుకు ఇవ్వలేదని ప్రతి ఒక్కరు నిలదీయాలని ప్రజలకు పిలుపు నిచ్చారు. మరో కోకన్వీనర్ డాక్ట ర్ రమేష్ చంద్ర మాట్లాడుతూ ప్రజల హక్కుల కోసం ప్రజలందరూ పోరాడాల్సిన సమయం వచ్చిందని లేకపోతే మన సూర్యాపేట జిల్లా ఒక అర్ధ శతాబ్దం వెనక్కి పోవడం తథ్యమని ఇది ఏ ఒక్కరి ఉద్యమం కాదు సూర్యాపేట జిల్లా అనే పది లక్షల మంది ప్రజల ఉద్యమం అని, అందరూ తప్పక చేయి కలిపి ఈ రైల్వే సాధన సమితి చేసే ఉద్యమాన్ని బలపరిచి మన ప్రజా ఆకాంక్షను ప్రభుత్వాలకు తెలియజేస్తూ తద్వారా రైల్వే లైన్ వచ్చే విధంగా ప్రజలు సహకరించాలన్నారు. కోఆర్డినేటర్ బిక్కుమాళ్ళ ఉపేందర్ మాట్లా డుతూ ఈ రైల్వే సాధన సమితి సూర్యాపేట నుంచి మొదలైంది దీన్ని అతి తక్కువ కాలంలోనే ఎంతో విజృంభిస్తుందని ,అది ప్రజల భాగస్వా మ్యం తోటే సాధ్యం అవుతుందని ప్రజలందరూ గమనించాలి అన్నారు. వివిధ రాజకీయ పక్షాలు, అందరూ ఏకంతంగా ఒకే ఏజెండగా సూర్యాపేటకి రైల్వే సాధించాలి అనే ఉద్దేశం తో పనిచేస్తే అతిత్వరలో మనకి రైల్వే లైన్ వస్తుందని తెలిపారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం సరైన దిశగా ఆలోచించి సరైన నిర్ణయం తీసుకుంటుందని ఆశిస్తున్నాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైల్వే సాధన సమితి గౌరవ అధ్యక్షులు డాక్టర్ రంగారెడ్డి గౌరవ సలహాదారులు డాక్టర్ ఊర రామ్మూర్తి యాదవ్, లింగంపల్లి భద్రయ్య, నూకల సుదర్శన్ రెడ్డి, తలమల్ల హసేన్, మామిడిఅంజయ్య, నల్లపాటి అప్పారావు, తోగిటి మురళి, నల్లకుంట్ల అయోధ్య, రిటైర్డ్ ఉపాధ్యాయులు నరసయ్య, సముద్రాల రాంబాబు ,మంజుల , తోట శ్యాం ప్రసాద్, పోతరాజు నరసయ్య, నారబోయిన వెంకట యాదవ్, ఎర్ర అఖిల్, అక్కినపల్లి రాము, రాచూరి సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

# నీల రవీందర్‌కు ఘన సన్మానం

భానుపురి/రంగారెడ్డి

తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య యువజన సంఘం నూతన రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన నీల రవీందర్‌కు రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు గందె సురేష్ ఆధ్వర్యంలో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నీల రవీందర్‌ను శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. రాష్ట్ర స్థాయిలో కీలక బాధ్యతలు చేపట్టిన ఆయన ఆర్యవైశ్య యువతను సంఘటితం చేస్తూ, వారి సంక్షేమం, సామాజిక అభివృద్ధి కోసం మరింత చురుకుగా సేవలందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఫరూఖ్‌నగర్ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఎల్కుర్తి నారాయణ, మండల ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు అనుమారి మురళీధర్, అవోపా రాష్ట్ర



నాయకులు పెండ్యాల జగదీశ్వర్, నాయకులు గుడిపాటి విజయ్ కుమార్, జవాడ యశ్వంత్ రాజ్, గడ్డ ఆంజనేయులు, వేముల ఆనంద్ బాబు, పెనుగొండ అశోక్ తదితరులు పాల్గొని నీల రవీందర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా



రాష్ట్ర కార్యదర్శిగా తనపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలుపుతూ, ఆర్యవైశ్య యువజన సంఘాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు యువత సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని నీల రవీందర్ తెలిపారు..

# ఈ నెల 10 వరకు ఓటర్ల జాబితా పరిశీలన

**-తహసీల్దార్లతో కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సమీక్ష**

భానుపురి/సూర్యాపేట కలెక్టరేట్

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర పరిశీలన (సర్) గడువు ఈ నెల 10వ తేదీ వరకు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం నుండి ఉత్తర్వులు జారీ చేసినందున బిఎల్వోలు ఇండ్ల సర్వే పూర్తి చేసి ఎన్యూమరేషన్ ఫారాల సేకరణను ఆగస్టు 10 నాటికి వంద శాతం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ స్పష్టం చేశారు. సోమవారం ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై తహసీల్దార్లతో సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఓటర్ల జాబితాలో అబ్సెంటీ, షిఫ్టెడ్, డెత్ లిస్టులోని ప్రతీ పేరును క్షేత్రస్థాయిలో పర్సన్-టు-పర్సన్ కన్ఫర్మ్ చేసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఆన్‌లైన్ డిజిటలైజేషన్‌లో తప్పులు దొర్లితే అధికారులపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. తహసీల్దార్లు, ఆర్డీవోలు వెంటనే రాజకీయ పార్టీల ప్రతినిధులతో సర్వపక్ష సమావేశాలు ఏర్పాటు చేయాలని, అధికారులందరూ ఫీల్డ్‌లోకి వెళ్ళి కనీసం 25 నుంచి 30 ఫారాలను స్వయంగా రాండమ్‌గా తనిఖీ చేయాలని నిర్దేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ బి. హరి సింగ్, డిఆర్ఓ ప్రేమ్ రాజ్,




సూర్యాపేట, కోదాడ, హుజుర్నగర్ ఆర్డిఓ లు వేణు మాధవ రావు, సూర్యనారాయణ, శ్రీనివాసులు, ఎన్నికల విభాగం నుండి రాజేందర్ రెడ్డి, భరత్, రణధీర్ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సమయానికి మించి హోటల్ నిర్వహించిన యజమానికి జరిమానా -- స్వచ్ఛ భారత్ సేవా శిక్ష అమలు

భానుపురి/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా చర్లపల్లి

మేడ్చల్--మల్కాజిగిరి కమిషనరేట్ పరిధిలోని చర్లపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో సమయానికి మించి హోటల్ నిర్వహించిన యజమానిపై పోలీసులు చర్యలు తీసుకున్నారు. తేదీ 22-07-2026 రాత్రి సమయంలో, నిర్ణీత సమయానికి మించి గోల్డెన్ కార్నర్ బిర్యానీ సెంటర్ను నిర్వహిస్తున్నందుకు యజమాని ఎం.డి. నజీర్ (40)పై చర్లపల్లి పోలీసులు ఈ-పెట్టి కేసు నమోదు చేశారు. ఈ కేసులో నిందితుడిని 5వ స్పెషల్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్, కుషాయిగూడ కోర్టులో హాజరుపరచగా, 03-08-2026న గౌరవ న్యాయమూర్తి రూ.1,250 జరిమానా విధించడంతో పాటు, సామాజిక బాధ్యతలో భాగంగా స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో సోషల్ సర్వీస్ (సేవా శిక్ష) నిర్వహించాలని ఆదేశించారు. కోర్టు ఆదేశాల మేరకు చర్లపల్లి పోలీసులు స్వచ్ఛ భారత్ సేవా శిక్షను అమలు చేసినట్లు తెలిపారు. ప్రజలు వ్యాపార సంస్థలను నిర్ణీత సమయాల్లోనే నిర్వహిస్తూ చట్టాలను పాటించాలని పోలీసులు సూచించారు.



## ప్రభుత్వం సస్పెన్షన్ చేసిన నర్సింగ్ ఆఫీసర్స్ ను విధుల్లోకి తీసుకోవాలి



భానుపురి /సూర్యాపేట టౌన్..

కామారెడ్డి జిల్లా బాన్సువాడ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి నర్సింగ్ ఆఫీసర్ రజిని, జమునను రాష్ట్ర ప్రభుత్వం శస్త్ర చికిత్స చేసే విభాగంలో ఇన్ఫెక్షన్ వచ్చిందని నెపంతో డ్యూటీలో ఉన్న నర్సింగ్ ఆఫీసర్ ను విధుల నుంచి తొలగించడం హేయమైన చర్యని అని సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కొండల్ జిల్లా సెక్రెటరీ నాగరాజు అన్నారు. ఇన్ఫెక్షన్ రావడానికి కారణం ఒక నర్సింగ్ ఆఫీసర్స్ కాదు అనేక కారణాలు ఉంటాయని అలాంటప్పుడు ఒక్క నరసింగ్ ఆఫీసర్స్ ని బాధ్యులను చేసి సస్పెండ్ చేయడం ప్రభుత్వం వారికి తీవ్ర అన్యాయం చేసిందని అన్నారు. ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా నర్సింగ్ ఆఫీసర్స్ పనిచేస్తున్నారని అలాంటి వారిపై సస్పెన్షన్ వేటు వేస్తే వాళ్ల కుటుంబ పోషణ ఏ విధంగా ఉంటుందో ఒకసారి ప్రభుత్వం పునర్ ఆలోచించి వెంటనే విధుల్లోకి తీసుకొని వారికి ఉద్యోగ భద్రతను కల్పించాలని కోరారు. ఆరోగ్య తెలంగాణ కోసం నర్సింగ్ ఆఫీసర్స్ నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో నరేష్, జగన్, రాజీవ్, నాగలక్ష్మి, ఆరోగ్య మేరీ, నీరజ, జమున తోటి నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు...

## పూజారులుగా పనిచేస్తున్న కుమ్మరులకు రూ.10 వేల జీతం ఇవ్వాలి



భానుపురి /సూర్యాపేట టౌన్

గ్రామ దేవతల వద్ద పూజారులుగా పని చేస్తున్న కుమ్మరులకు దూప, దీప నైవేద్యం క్రింద నెలకు రూ.10 వేల జీతాలుగా ఇవ్వాలని కుమ్మరి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఏడుకొండల వెంకటేష్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సోమవారం జిల్లా జిల్లా కేంద్రంలో జిల్లా కన్వీనర్ సలిగంటి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన జిల్లా కార్యవర్గ తొలి సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుమ్మరి వృత్తి దారులకు వృత్తి శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయాలని, కుమ్మరి కార్పొరేషన్ కూడా ఏర్పాటు చేసి వృత్తిదారుల సమస్యలను తక్షణమే పరిష్కారించాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర అధ్యక్షులు నడికుడి జయంత్ రావు అన్ని జిల్లాల్లో కమిటీ సమావేశాలు నిర్వహించు కోవడం జరుగుతుందన్నారు. జిల్లా గౌరవ సలహాదారులు వై.వెంకటేశ్వర్లు, ఖమ్మంపాటి రేణుబాబుల సూచనల మేరకు జిల్లాలోని నాలుగు నియోజక వర్గాలకు ఇంచార్జీలను నియమించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## అవయవ దానం మరొక జీవితానికి ఆరంభం



భానుపురి/సూర్యాపేట టౌన్

జాతీయ అవయవ దాన దినోత్సవం సందర్భంగా సూర్యాపేట స్పందన శరీర, అవయవ దాన సేవా సంస్థ ఆధ్వర్యంలో స్థానిక మార్కెట్ రోడ్డు నందలి ఖమ్మంపాటి అంతయ్య (84) ప్రముఖ మార్క్సిస్టు కమ్యూనిస్టు నేత తన మరణానంతరం శరీర దానం చేయడానికి. అంగీకార పత్రాన్ని అందజేశారు. స్పందన అవయవదాన సంస్థ అధ్యక్షులు గుండా రమేష్ మాట్లాడుతూ శరీర దానం వైద్య పరిశోధనలకు ఉపయోగపడే మహా యజ్ఞం లాంటిదని, బ్రెయిన్ డెడ్ పరిస్థితుల్లో కూడా అవయవదానం (కిడ్నీలు, కాలేయం, ఊపిరితిత్తులు, గుండె, క్లోమం, నేత్రాలు) అవసరమైన వారికి చేయడం వలన పునర్జన్మ ప్రసాదించవచ్చని, ఈ ప్రక్రియ జీవితాన్ని తిరిగిచ్చే మహాదానమని వివరించారు. శరీర దాతగా ముందుకు వచ్చిన కే అంతయ్య మాట్లాడుతూ తన నిర్ణయం ఒక కుటుంబానికి ప్రాణాపాయ స్థితిలో కొత్త ఆశను, సరికొత్త జీవితాన్ని అందిస్తుందని ఉద్దేశంతో అంగీకరించాలని తెలిపారు. సంస్థ కోశాధికారి హెచ్. పిచ్చిరెడ్డి, ప్రధాన కార్యదర్శి మిట్ట కొలకోటయ్య తదితర సభ్యులు మాట్లాడుతూ అవయవదానంపై మరింత అవగాహన కల్పించడంలో ప్రభుత్వం, వైద్య విభాగం, స్వచ్ఛంద సంస్థలు కృషి చేయాలని తెలిపారు.

## ప్రజల ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాం




భానుపురి/డీఎస్పీ కార్యాలయం

సూర్యాపేట డివిజన్ కార్యాలయం నందు డిఎస్పీ ప్రసన్న కుమార్ పోలీస్ ప్రజావాణి కార్యక్రమం నిర్వహించి బాధితుల నుండి పిర్యాదులు స్వీకరించి బాధితులతో మాట్లాడారు. సమస్యలు సంభదిత అధికారులకు ఆదేశాలు ఇచ్చి భరోసా కల్పించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ ఎస్పి నరసింహ ఆదేశాల మేరకు ప్రతి సోమవారం డివిజన్ స్థాయి పోలీస్ ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరిగినది అని అన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని తెలిపినారు.

## నిర్ణిత గడువు లోగా ఎస్ఐఆర్ కార్యక్రమం పూర్తి చేయాలి

భానుపురి/సూర్యాపేట కలెక్టరేట్




ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమంలో అందుబాటులో ఉన్న సమయాన్ని పూర్తిస్థాయిలో వినియోగించి ఓటర్ల వివరాల డిజిటలైజేషన్‌ను వేగవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు. సోమవారం హైద రాబాద్ నుంచి ఎస్ఐఆర్ కార్యక్రమం పురోగతి, ఓటర్ల వివరాల డిజిటలైజేషన్, ఎన్యూమరేషన్ ప్రక్రియ తదితర అంశాలపై జిల్లా ఎన్నికల అధికారులతో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ (ఐడీఓసీ) నుంచి జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి తేజస్ నంద్ లాల్ పవార్ ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్లు క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ చేపట్టి, నిర్ణిత గడువు లోగా పనులు పూర్తయ్యేలా చర్యలు తీసు కోవాలని సూచించారు. ఓటరు జాబితాలో డూప్లికేట్ ఎంట్రీలు, అనామలీస్ మ్యాపింగ్ సమస్యలు, డీఎస్ఈ/ఏఎస్డీ సంబంధిత అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలన్నారు. కుటుంబ సభ్యుల వివరాలను సమగ్రంగా పరిశీలించి ఒకే పోలింగ్ కేంద్రంలో ఓటు ఉండేలా చూడాలని సూచించారు. ఫోటో మిస్‌మ్యాచ్ ఉన్న ఓటర్ల వివరాలను తప్పనిసరిగా పరిశీలించి సరిచేయాలని బీఎల్‌వోలకు ఆదేశించారు. 18 సంవత్సరాలు పూర్తి చేసిన అర్హులైన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయడా నికి ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. బీఎల్‌వోలు, బీఎల్ఏలు సమన్వయంతో పనిచేస్తూ ప్రతి క్లెయిమ్, అభ్యంతరాన్ని నిబంధనల ప్రకారం పరిశీలించాలని సూచించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలని తెలిపారు., సమావే శాల ఫోటోగ్రాఫ్, సంతకాలు మరియు ఇతర వివరా లను నమోదు చేయాలని ఆదేశించారు. ప్రత్యేక సవరణ కార్యక్రమానికి సంబంధించిన షెడ్యూల్‌ను కచ్చితంగా పాటిస్తూ నిర్ణీత గడువులోపు అన్ని ప్రక్రియలను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ బి. హరి సింగ్, డిఆర్ఓ ప్రేమ్ రాజ్, సూర్యాపేట, కోదాడ, హుజుర్నగర్ ఆర్డిఓ లు వేణు మాధవ రావు, సూర్యనారాయణ, శ్రీనివాసులు, ఎన్నికల విభాగం నుండి రాజేందర్ రెడ్డి, భరత్, రణధీర్ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

- ప్రజావాణి పోర్టల్‌లో ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ నమోదు..
- ప్రజావాణి దరఖాస్తులు 117
- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్....





భానుపురి/సూర్యాపేట కలెక్టరేట్

ప్రజల సమస్యల పరిష్కారమే వేదికగా సాగుతున్న ప్రజావాణి కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశా ల మేరకు జిల్లా మరియు డివిజన్ స్థాయి ప్రజావాణి దరఖాస్తులను తప్పనిసరిగా ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేయాలని స్పష్టం చేశారు. పాత ప్రజావాణి పోర్టల్‌లో ఇంకా పరిష్కారం కాకుండా ఉన్న దరఖాస్తు లను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కొత్తగా అందుతున్న దరఖాస్తులను ఎప్పటికప్పుడు పోర్టల్‌లో నమోదు చేయాలని సూచిం చారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రజావాణిలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను తక్షణమే పరిష్కరించేలా సంబం ధిత శాఖల అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని తెలిపారు. ప్రజలు పెట్టుకున్న అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా, నిర్ణీత గడువులోగా వాటిని పరిష్క రించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. రెవెన్యూ డివిజన్ అధికారి స్థాయిలో ప్రారంభమైన ప్రజావాణి కార్యక్రమంపై కూడా కలెక్టర్ సమీక్షించారు. డివిజన్ స్థాయి ప్రజావాణికి అన్ని శాఖల డివిజనల్ అధికా రులు తప్పనిసరిగా హాజరయ్యేలా జిల్లా అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. స్థానిక సమస్యలు స్థానికంగానే పరిష్కారమైతే ప్రజలకు ఇబ్బందులు తప్పుతాయని ఆయన పేర్కొన్నారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో భూ సమస్య లకి సంబందించి 59 దరఖాస్తులు, డిడబ్ల్యూఓ 10, డిపిఓ 7, డి ఏం అండ్ హెచ్ ఓ 6, మిగిలిన 35 దరఖాస్తులు వివిధ శాఖలకి చెందినవని, మొత్తం 117 దరఖాస్తులు వచ్చాయాని వాటిని పరిష్కరిం చేందుకు శాఖల వారీగా పంపించటం జరిగిందని కలెక్టర్ ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ బి. హరి సింగ్, డిఆర్ఓ ప్రేమ్ రాజ్, జిల్లాపరిషత్ సీఈఓ శిరీష, డిఆర్డిఎ పిడి సన్యాసయ్య, సిపిఓ కిషన్, డిఇఓ అశోక్, డిపిఓ యాదగిరి జిల్లా అధికారులు, తదితరులు హాజరైనారు.

## పోలీస్ గ్రీవెన్స్ డేలో బాధితుల పిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పి

భానుపురి/సూర్యాపేట ఎస్పీ కార్యాలయం



సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పోలీస్ గ్రీవెన్స్ డే కార్యక్రమంలో జిల్లా ఎస్పి నరసింహ పిర్యాదుదారుల నుండి వినతులు స్వీకరించారు. జిల్లా పరిధిలోని వివిధ మండలాల నుంచి వచ్చిన బాధితులు వివిధ సమస్యలపై ఫిర్యాదులకు సంబంధించి బాధితులు ఎస్పి ని ప్రత్యక్షంగా కలిసి వినతులు సమర్పించారు. ఈ సందర్భంగా ఎస్పి ప్రతి ఒక్క బాధితుడి సమస్యను విని, వాటి పరిష్కారం కోసం తక్షణ చర్యలు తీసుకునేలా సంబంధిత పోలీస్ అధికారులుతో ఫోన్ ద్వారా మాట్లాడి అవసరమైన సూచనలు జారీ చేశారు. ప్రజలకు త్వరితగతిన న్యాయం అందేలా, వారి సమస్యలను ఆలస్యం చేయకుండా పరిష్కరించాలనే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే, ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటుందని ఎస్పి తెలిపారు. చట్టబద్ధమైన విధానంలో ప్రతి ఫిర్యాదును పరిశీలించి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## పోలీసు వాహనాల పాత సామాగ్రి భహిరంగ వేలం నిర్వహణ

భానుపురి/సూర్యాపేట ఎస్పీ కార్యాలయం.



పోలీసు వాహనాల పాత సామాను వేలం నిర్వహిస్తున్నట్లు సూర్యాపేట జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్ గారు ఒక ప్రకటనలో తెలిపారు. ఇందిరమ్మ కాలనీ లో గల పాత పోలీసు కార్యాలయం నందు 5వ తేదీ బుధవారం రోజున 10 గంటలకు పోలీసు వాహనాల పాత బ్యాటరీలు, టైర్లు ఇతర పాత సామాన్లు బహిరంగ వేలం నిర్వహించబడును. ఉత్సాహవంతులైన వ్యాపారులు నేరుగా పాల్గొనవచ్చు. వివరాలకు పోలీసు ట్రాన్స్పోర్ట్ అధికారి ఆర్ఎస్ఐ సురేష్ 8712686019 ను సంప్రదించవచ్చు.

## సూర్యాపేట షీ టీమ్స్, బరోసా సెంటర్ పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన సదస్సు







భానుపురి/సూర్యాపేట రూరల్

సూర్యాపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇమాంపేట కస్తూరిబా మైనారిటీ బాలికల గురుకుల పాఠశాల లో సోమవారం సూర్యాపేట జిల్లా షీ టీమ్ భరోసా కేంద్రం బృందం సంయుక్తంగా 'పోలీస్ అక్క' షీ టీమ్స్ లపై విద్యార్థినులకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమం సందర్భంగా సూర్యాపేట షీ టీమ్ ఎస్ఐ జి. నీలిమ విద్యార్థి నులను ఉద్దేశించి మాట్లాడారు. బాలికలు, మహిళల భద్రత కోసం తెలంగాణ పోలీస్ శాఖ అందిస్తున్న సేవలపై ఆమె వివరించారు. అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి, చిన్న పిల్లలపై జరిగే లైంగిక, మానసిక వేధింపులను అడ్డుకోవడం, గుడ్ టచ్ – బ్యాడ్ టచ్, మంచి స్పర్శ, చెడు స్పర్శల మధ్య తేడాలను గుర్తించాలి, సామాజిక మాధ్యమాలను ఉపయోగించేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వాటి ప్రభావం, సమాజంలో ధైర్యంగా ఎలా ఎదురొదగాలి అనే అంశాలపై అవగాహన కల్పించారు. ఏదైనా అత్యవసర పరిస్థితి లేదా వేధింపులు ఎదురైతే వెంటనే 100 / 112సూర్యాపేట షీ టీమ్ వాట్సాప్ నంబర్ 8712686056 షీ టీమ్స్ పోలీసులను ఎలా ఆశ్రయించాలో విద్యార్థినులకు వివరించారు. ఈ అవగాహన కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేక అధికారి నారాయణమ్మ పాఠశాల ఉపాధ్యాయ బృందం సుమారు 250 మంది విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## జైల్ భరో ను జయప్రదం చేయాలి

-మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి




కట్టంగూర్, ఆగస్టు 3:

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా, కార్మిక, కర్షక వ్యతిరేక విధానాల ను నిరసిస్తూ ఆగస్టు 10వ తేదీన దేశవ్యాప్తంగా చేపట్టే జైల్ భరో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు. మండలకేంద్రంలో సోమవారం కందాల ప్రమీల అధ్యక్షతన జరిగిన సీపీఎం నకిరేకల్ నియోజకవర్గ స్థాయి సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా జూలకంటి మాట్లాడుతూ నాడు దేశ స్వాతంత్ర్యం కోసం బ్రిటిష్ ప్రభు త్వంపై క్విట్ ఇండియా ఉద్యమం జరిపితే నేడు ఏకపక్షంగా అమలవుతున్న ప్రజావ్యతిరేక విధానాలపై ఈ జైల్ భరో' పోరాటం జరుగుతోందని, రైతు, వ్యవసాయ కార్మిక సంఘా లు, సీఐటీయూ ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొనాలని, కార్యక్రమ విజ యవంతం కోసం నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో సభలు, సమావేశాలు నిర్వహించాలని పార్టీ శ్రేణులకు సూచి ంచారు. నవంబర్‌లో ఏఐకేఎస్ 36వ మహాసభలు అలాగే, వచ్చే నవంబర్ నెలలో నల్లగొండ జిల్లా కేంద్రంలో జరిగే అఖిల భారత కిసాన్ సభ 36వ మహాసభలను కూడా దిగ్వి జయం చేయాలని కోరారు. ఈ మహాసభల్లో దేశవ్యాప్తంగా రైతాంగం ఎదుర్కొంటున్న కీలక సమస్యలపై చర్చించి, భవి ష్యత్ కార్యాచరణను రూపొందిస్తారని తెలిపారు. ఈ సమా వేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు బొంతల చంద్రారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, పెంజర్ల సైదులు, బొజ్జ చిన్న వెంకులు, అవిశెట్టి శంకరయ్య, రాచకొండ వెంకటేశ్వర్లు, పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అవయవదానంపై అవగాహన ర్యాలీ

కట్టంగూర్, ఆగస్టు 3:




ప్రపంచ అవయవ దాన దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం లయన్స్ క్లబ్ ఆఫ్ కట్టంగూర్ కింగ్స్ ఆధ్వర్యంలో స్థానికంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, లయన్స్ క్లబ్ ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొని అవయవ దాన ప్రాముఖ్యతపై ప్రజలకు చైతన్యం కలిగిం చారు. ఈ సందర్భంగా ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ జమున మాట్లాడుతూ మరణానంతరం చేసే అవయవ దానం మరికొందరి జీవితాల్లో వెలుగులు నింపి పునర్జన్మ నిస్తుందని, ప్రతి ఒక్కరూ అవయవ దానంపై సానుకూల అవగాహన పెంచుకుని స్వచ్ఛందంగా ముందుకు రావా లని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు గుడిపాటి శివప్రసాద్, ప్రధాన కార్యదర్శి మంగదుడ్ల శ్రీనివాస్, ట్రెజరర్ కల్లూరి వెంకటేశ్వర్లు, క్లబ్ కోఆర్డినేటర్ రెడ్డిపల్లి సాగర్, ఉపాధ్యక్షుడు బసవోజు వినోద్ కుమార్, జాయింట్ సెక్రటరీ పోగుల రాములు, రాపోలు వెంకటేశ్వర్లు, ఆర్ఎంపీ వైద్యులు చిత్రం నరసింహ, మన్నెం అంజయ్య, శ్రీపాద రామకృష్ణ, జెల్లా అశోక్, బొడ్డుపల్లి వెంకన్న, దండంపల్లి వెంకన్న, మాదగోని రామకృష్ణ, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.